# SELF ASSESSMENT MODEL PAPER – IV – 2024-2025

| | | |
|---|---|---|
| **UDISE Code** | **Class** | : **8** |
| | **Subject** | : **TELUGU** |
| **Child ID** | **No.of Questions** | : **15** |
| | **Total Marks** | : **35** |
| **Child Name** | **Duration** | : **60minutes** |

**సెక్షన్ – A : బహుళైచ్ఛిక ప్రశ్నలు – ప్రతి ప్రశ్నకి 4 ఎంపికలు ఉంటాయి. మరియు ఆ ఎంపికలలో ఒక ఎంపిక మాత్రమే సరైన సమాధానం అవుతుంది.** **10 × 2 = 20**

**1. కింది వాక్యాన్ని చదివి, గీత గీసిన పదానికి సరైన అర్థమును గుర్తించండి.**

విద్యార్థులు విజ్ఞాన తృష్ణను తప్పక కల్గి ఉండాలి. [ ]

A) మనసు B) మంచితనం C) కోరిక D) క్షేమం

**2. కింది వాక్యంలో గీత గీసిన పదానికి వికృతి పదాన్ని గుర్తించండి.**

అమావాస్య నాటి రాత్రి చీకటిగా ఉంటుంది. [ ]

A) రాతిరి B) పగలు C) తమస్సు D) అంధకారం

**3. కింది వాక్యాన్ని చదివి, గీత గీసిన పదానికి సరైన నానార్థాలను గుర్తించండి.**

దేశ భాషలందు తెలుగు లెస్స. [ ]

A) క్షామం, క్షేమం B) పవిత్రత, పాత్రత C) యోగ్యం, క్షామం D) యోగ్యం, శ్రేష్ఠం

**4. కింది వాక్యంలో గీత గీసిన పదానికి సరైన పదవిభజనను గుర్తించండి.**

రాజయ్యకు గల ఏకైక పుత్రిక రజని అందరికీ తలలో నాలుకలా ఉంటుంది. [ ]

A) ఏక + ఒక B) ఏక + ఐక C) ఏక + ఏక D) ఎక + ఐక

**5. కింది వాక్యంలో గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించండి.**

**పనిపాటలు** లేనివారికి ఊరంతా చుట్టాలే. [

A) షష్ఠీ తత్పురుష సమాసం B) ద్వంద్వ సమాసం C) ద్విగు సమాసం D) నఞ్ తత్పురుష సమాసం

**6. కింది వాక్యాలలో వృత్యనుప్రాసాలంకారంనకు చెందని ఉదాహరణను గుర్తించండి.** [ ]

A) వాడు బడికి వడి వడిగా వచ్చాడు. B) విష్ణు రోచిష్ణు జిష్ణు సహిష్ణు కృష్ణ

C) బావిలోకి తొంగి చూస్తే పాతాళం కనిపిస్తుంది. D) ధీరవీర పరాక్రమ రాకుమార! లేరా పోరు సలుప కదలిరా !

**7. కింద వాక్యంలో గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం ను గుర్తించండి.**

నిత్యం మనకుతూర్పు దిక్కున కంటికి కన్పించే దైవం **భాస్కరుడు**. [ ]

A) విద్యను అర్థించువాడు (ఛాత్రుడు) B) అజ్ఞానమనే చీకటిని పారద్రోలువాడు (ఉపాధ్యాయుడు)

C) శౌర్యమును ప్రదర్శించేవాడు (వీరుడు) D) కాంతిని కలుగజేయువాడు (సూర్యుడు)

**కింది గద్యాన్ని చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

గజల్ అనే పదం గజాల్ నుంచి పుట్టింది. ఉర్దూ సాహిత్యం నుంచి తెలుగులోకి వచ్చిన సాహిత్య ప్రక్రియ ఇది. అరబ్బీ భాషలో గజల్ అనగా **రాగాలాపన** అని అర్థం. ఛందో వ్యాకరణ బద్ధమై, లయాత్మకమైన నడకతో, స్వే చ్ఛా ప్రవృత్తిని,నిర్భర భావావేశాన్ని ప్రకటించే సాధనం గజల్. ఇందులో విషయ వ్యాప్తి అధికం. భావం ఏ చరణానికి ఆ చరణం విడి విడిగా ఉంటుంది. పల్లవిని **మత్లా** అనీ, చరణాన్ని **మక్తా** అని అంటారు. అంత్యప్రాసతో పాటు, కవి **నామముద్ర** ఉంటుంది.దీన్నే **తఖల్లస్** అంటారు. కొండంత భావాన్ని గోరంతతో చెప్పే రసగుళిక గజల్.


https://www.schools360.in/

8. అరబ్బీ భాషలో గజల్ అనగా ఏమిటి? [ ]

A) ఆలాపన B) రాగాలాపన C) గజాల్ D) పాటకచేరి

9. గజల్ లోని పల్లవిని, చరణాన్ని వరుసగా ఏమంటారు? [ ]

A) మక్తా, మత్లా B) మత్లా, ముత్లా C) మత్లా, మక్తా D) మక్తా, ముత్లా

10. గజల్ ఏ సాహిత్యం నుంచి తెలుగులోకి వచ్చినది? [ ]

A) తమిళం B) ఉర్దూ C) హిందీ D) కన్నడం

**సెక్షన్ – B: మీ జవాబు పత్రంలో ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.** **3 × 2 = 6**

11. కింది పదాలకు అర్థాలు రాసి, సొంత వాక్యాలు రాయండి.

1. **అభిలాష :** ------------------------------------------------------------

2. **భవిత :** ------------------------------------------------------------

12. కింది పేరాను చదివి, రెండు ప్రశ్నలు తయారుచేయండి.

శ్రీమహావిష్ణువు దశావతారాలు ఎత్తి పలువురిని అంతమొందించాడు. మత్స్యావతారంలో సోమకాసురుని చంపాడు. కూర్మావతారంలో మందగిరినిమోసి పాలసముద్రం చిలకడానికి దేవతలకు సాయపడ్డాడు. వరాహరూపంలో హిరణ్యాక్షుని చంపాడు. నరసింహావతారంలో హిరణ్యకశిపుని చీల్చాడు. వామనుడై బలిని పాతాళానికి పంపాడు. పరశురామావతారంలో రాజుల దర్పాన్ని అణచాడు. రామావతారంలో రావణుని వధించాడు. కృష్ణావతారంలో దుష్టులను అంతం చేశాడు. బుద్ధుడై పురస్త్రీల బుద్ధిని మార్చి, శివుని చేత త్రిపురాసురుని చంపించాడు. కల్కిగా నీతిహీనులను నేలకూల్చాడు.

1.------------------------------------------------------------

2.------------------------------------------------------------

13. గజల్ ప్రక్రియ లక్షణాలను గురించి రాయండి.

## సెక్షన్ – C

**14. క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.**

అ) కొందరు పాండితీధనులు, కొందరు నాగరకుల్ వదావదుల్ ( ఈ పద్యానికి గురు,లఘువులు గుర్తించండి)

ఆ) నేలతల్లిని నమ్ముకుని **రైతులు** పంటలు పండిస్తారు. ( గీత గీసిన పదానికి పర్యాయపదాలను రాయండి)

ఇ) చదువు అజ్ఞానాన్ని తొలగిస్తుంది. చదువు విజ్ఞానాన్నిస్తుంది. ( ఈ వాక్యాలను సంశ్లిష్ట వాక్యాలుగా మార్చి రాయండి)

ఈ) **శర్కర**తో చేసిన లడ్డులు బహుతీపి. ( గీత గీసిన పదానికి వికృతి పదాన్ని రాయండి)

## సెక్షన్ – D

**కింది ప్రశ్నకు జవాబు రాయండి.** **1 × 5 = 5**

15. శ్రీకృష్ణ దేవరాయలుచే ‘ దేశభాషలందు తెలుగు లెస్స’ అని కీర్తింపబడిన భాష మన తెలుగు భాష. తేనెలొలుకు భాష మన తెలుగు భాష . అటువంటి అమృత భాష అయిన **“ తెలుగు భాష ఔన్నత్యాన్ని గురించి మీ సొంతమాటల్లో రాయండి”**